# మాకు మీరు మరింత బాగా తెలిసేందుకు సాయపడండి

HSBC
The world's local bank

# మీ కస్టమర్‌ని తెలుసుకోండి

## మరియు

# యాంటీ మనీ లాండరింగ్

## కస్టమర్ చైతన్యం

### మనీ లాండరింగ్ మరియు టెరరిస్ట్ ఫైనాన్సింగ్ అంటే ఏమిటి?

మనీ లాండరింగ్ అంటే ఆర్థిక ఆస్తులను మరుగుపరచి, వాటిని ఉత్పాదన చేసిన చట్టబద్ధంకాని చర్యని కనిపెట్టకుండా వాడడం అన్నమాట. మనీ లాండరింగ్ ద్వారా, ఆవిధంగా చేస్తున్న వ్యక్తి, సదరు నేర చర్యలనుండి నిధులను చట్టబద్ధంగా అగుపించే మూలాని రూపాంతరం చేస్తాడు.

టెరరిజం (ఉగ్రవాదానికి)కి ఫైనాన్సింగ్ అంటే ఏ రూపంలోనైనా ఉగ్రవాదం లేదా దానిని ప్రోత్సహించే, ప్రణాళిక వేసే లేదా ఉగ్రవాదంలో పాలుపంచుకునే వారు. ఉగ్రవాదానికి మూలాలు చట్టబద్ధం అయివుండచ్చు లేదా కాకపోవచ్చు. ఈ రెండు కార్యకలాపాలు ముడిపడి ఉంటాయి, ఎంచేతంటే, డబ్బుని లాండర్ చేసే విధానాలు, టెర్రరిస్ట్ (ఉగ్రవాద) ఫైనాన్సింగ్ మూలాలను కప్పిపుచ్చి, వాడేందుకై ఉపయోగించేవి ఒకటే రకంవి.

### మనీ లాండరింగ్ నేరం అంటే ఏమిటి ?

ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ ఆక్ట్ (మనీలాండరింగ్ నిరోధక చట్టం) 2002 (పిఎంఎల్ఏ) కింద, ఎవరైనా సరే ప్రత్యక్షంగానూ, లేదా పరోక్షంగానూ చేయాలని ప్రయత్నించినా లేదా బుద్ధిపూర్వకంగా సహాయపడినా లేదా బుద్ధిపూర్వకంగా ఒక నేరంతో సంబంధం కలిగిన చర్యలలో పాల్గొన్నా లేదా వాస్తవంగా ప్రమేయం కల్పించుకున్నా మరియు దానిని మచ్చలేని ఆస్తి అని చెప్పుకుంటే, వారు మనీ లాండరింగ్ నేరం కింద దోషిగా పరిగణించబడతారు.

### కెవైసి అంటే ఏమిటి ?

కెవైసి అంటే "నో యువర్ క్లయింట్ / కస్టమర్" (మీ వినిమయదారుని / కస్టమర్‌ని తెలుసుకోండి) అన్న మాటలకి పొట్టిపేరు. ఇది సామాన్యంగా క్లయింట్ ఐడెంటిఫికేషన్ ప్రాసెస్ (క్లయింట్ గుర్తింపు ప్రక్రియ)కి వాడే పదం. కెవైసి బ్యాంకులకి తమ కస్టమర్ల గురించి మరియు వారి ఆర్థిక వ్యవహారాలను గురించి తెలుసుకునేందుకు/అర్థం చేసుకునేందుకు, తద్వారా వారి రిస్కులను సంభాళించేందుకు మరియు తమ కస్టమర్లకి మరింత మేలైన సేవను అందజేసేందుకు తోడ్పడుతుంది.

### కెవైసి మ్యాండేటరీయా (తప్పనిసరా) ?

అవును. అది నియమబద్ధమైన మరియు శాసనబద్ధమైన అవసరం. 29నవంబరు 2004 నాడు నో యువర్ కస్టమర్ (కెవైసి) స్టాండర్డ్స్ (ప్రమాణతలు) – యాంటీ మనీ లాండరింగ్ (ఏఎంఎల్) చర్యల – గురించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వారు జారీచేసిన మార్గదర్శక సూత్రాలననుసరించి, బ్యాంకులు కెవైసి ప్రమాణతలు మరియు ఏఎంసి చర్యల గురించిన ఒక సమగ్రమైన పాలసీ ఫ్రేంవర్క్‌ని స్థిరపరచడం ఆవశ్యకంగా ఉంటుంది. 1 జూలై 2005 నాటి నుండి అమలులోకి వచ్చిన పిఎంఎల్ఏ మూలంగా, బ్యాంకులు, ఆర్థిక సంస్థలు మరియు ఇంటర్మీడియరీలు (మధ్యవర్తి సంస్థలు), దానికింద ఏర్పరచిన చట్టం మరియు "నిబంధనల" ప్రకారం, కెవైసి మరియు ఏఎంఎల్‌ల గురించిన కొన్ని ప్రమాణతలను పాటించవలసి ఉంటుంది.

### బ్యాంకులు క్లయింట్ల గుర్తింపుని వెరిఫై (నిజనిరూపణ) చేయడాన్ని ఎప్పుడు ప్రారంభిస్తాయి ?

పిఎంఎల్ఏ ప్రకారం, బ్యాంకులు క్లయింట్ల ఐడెంటిటీ రికార్డ్సను మరియు ప్రస్తుత చిరునామా లేదా శాశ్వత చిరునామా లేదా చిరునామాలను, క్లయింట్ యొక్క వ్యాపార స్వరూపాన్ని మరియు అతను అకౌంటు తెరుస్తున్నప్పుడు లేదా దానితో ఏదైనా ట్రాన్సాక్షన్‌ని జరుపుతున్నప్పుడు అతని ఆర్థిక స్థితిని నిజనిరూపణ చేయవలసి ఉంటుంది.

### బ్యాంకుని నేను ఎటువంటి గుర్తింపుని అందజేయవలసి ఉంటుంది ?

గుర్తింపుకై ఉత్తమమైన డాక్యుమెంట్లు (పత్రాలు) ఒక ప్రభుత్వ అధికారి జారీచేసినవి. వీటిలో ఒక ఫోటో, చిరునామా మరియు సంతకం ఉంటాయి. ఒక వ్యక్తికి, తన గుర్తింపుని స్థిరపరిచేందుకై పాస్‌పోర్టు, వోటర్ల ఐడి, డ్రైవింగ్ లైసెన్స్, ప్రభుత్వ ఐడి కార్డు, డిఫెన్స్ ఐడి కార్డు, ఫోటో ప్యాన్ కార్డు, ఫోటో రేషన్ కార్డు సరిపోతాయి.

నాన్-ఇండివిడ్యువల్ అకౌంట్లకి, వ్యక్తిగతంగా సంతకం చేస్తున్న వారి గుర్తింపుకై పేర్కొన్న డాక్యుమెంట్లే కాకుండా, ఈ కిందివి కూడా అవసరమౌతాయి:

సోల్ ప్రొప్రయిటరీ ఫర్మ్‌లు, పార్ట్‌నర్‌షిప్ ఫర్మ్‌లు, లిమిటెడ్ మరియు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు, సొసైటీలు, ట్రస్ట్‌లు, హిందూ అన్‌డివైడెడ్ ఫ్యామిలీ (హెచ్‌యుఎఫ్)- సేల్స్/ సర్వీస్ టాక్స్ / ఎక్సైజ్ రిజిస్ట్రేషన్, షాప్స్ మరియు ఎస్టాబ్లిష్‌మెంట్ ఆక్ట్ కింద రిజిస్ట్రేషన్, సంస్థ యొక్క ప్యాన్ ఐడి / ఇన్‌కం టాక్స్ (ఐటి) రిటర్న్, సంస్థ పేరుతో గల వాటర్/ఎలెక్ట్రిసిటీ/ మ్యునిసిపల్ టాక్స్ బిల్లు, పార్ట్‌నర్‌షిప్ ఫర్మ్‌ల పార్ట్‌నర్‌షిప్ డీడ్,

లిమిటెడ్ మరియు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలకి అదనంగా - మెమొరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్, సర్టిఫికేట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్, బోర్డ్ రెజెల్యూషన్, షేర్‌హోల్డింగ్ పొకడని స్థిరపరిచేందుకై రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీకి నివేదించిన వార్షిక రిటర్న్ యొక్క కాపీ, షేర్‌హోల్డింగ్ పొకడని గుర్తింపు చేసేందుకై ఆన్యువల్ జనరల్ మీటింగ్ (ఏజిఎం) తర్వాత రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీకి నివేదించిన వార్షిక రిటర్న్‌తోబాటు నివేదించే ఫారం 32 యొక్క సర్టిఫైడ్ కాపీ

సొసైటీలకి అదనంగా- సొసైటీ రకాన్నిబట్టి రిజిస్ట్రార్ ఆఫ్ కో ఆపరేటివ్ సొసైటీస్ లేదా సబ్-రిజిస్ట్రార్ ఆఫ్ అష్యూరెన్సెస్‌తో నివేదించిన సొసైటీ రిజిస్ట్రేషన్ యొక్క సర్టిఫైడ్ ఫోటోకాపీ, బైలాస్ / మెమొరాండం ఆఫ్ అసోసియేషన్ / కాన్‌స్టిట్యూషన్, ఏది వర్తిస్తే అది. అకౌంట్ తెరిచేందుకు మరియు సంతకం నిర్దేశనల గురించి మెమొరాండం ఆఫ్ అసోసియేషన్/ బైలాస్‌లో జాబితా చెయ్యబడ్డ మేనేజింగ్ కమిటీ/ బోర్డ్/ ఆఫీస్ బేరర్లచే ప్యాస్ చెయ్యబడ్డ రెజెల్యూషన్, ప్యాన్ కార్డు/ ప్యాన్ అలాట్‌మెంట్ లెటర్.

ట్రస్ట్ అకౌంట్స్ ట్రస్ట్ డీడ్ కాపీ, ఛారిటీ కమీషనర్‌చే జారీ చెయ్యబడిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ఫోటోకాపీ, ఐటి రిటర్న్స్, ట్రస్టీలచే ఛారిటీ కమీషనర్‌కి ఫైల్ చెయ్యబడిన రిటర్న్స్, అకౌంటు తెరిచేందుకు ట్రస్టీలచే ప్యాస్ చెయ్యబడిన రెజెల్యూషన్.

హెచ్‌యుఎఫ్ అకౌంట్లకి – హెచ్‌యుఎఫ్ యొక్క ప్యాన్ ఐడి

*పైన పేర్కొనబడినది విస్తారమైన జాబితా కాని లేదా సమాచారం కానీ కాదు, ఇది సంక్షిప్తమైనది మాత్రమేనని దయచేసి గమనించండి. మరిన్ని దయచేసి మా బ్రాంచ్‌లని సంప్రదించేకు కాని, మా ఫోన్ బ్యాంకింగ్ నంబర్లకు కాల్ చేసేందుకు కాని లేదా మాకు వద్ద info@hsbc.co.in రాసేందుకు కాని సంకోచించకండి.*

### కెవైసి ఉద్దేశాలకై బ్రాంచి వద్ద నేనవర్ని సంప్రదించవలసి ఉంటుంది ?

బ్యాంక్ వద్ద మీరు సంప్రదించవలసింది మీ రిలేషన్‌షిప్ మేనేజర్‌ని లేదా మీ అకౌంటుని తెరిచి, మీ ట్రాన్సాక్షన్ల గురించి మీతో సంపర్కం పెట్టుకున్న అధికారిని.

### బ్యాంకు వారు కెవైసి సమాచారాన్ని ఏం చేస్తారు ?

అకౌంటు తెరిచే సమయంలో కాని/కొనసాగుతున్న ఆధారాన్ని బట్టి, బ్యాంక్‌ద్వారా సేకరించబడిన కస్టమర్ ప్రొఫైల్ సమాచారం గోప్యంగా ఉంటుంది మరియు వర్తించే చట్టాలు మరియు నిబంధనల కింద అవసరమైతే తప్ప, ఏ వ్యక్తికీ వెల్లడించబడవు.

### నేను బ్యాంకుకి కావలసిన కెవైసి సమాచారం/డాక్యుమెంట్స్ అందజేయకపోతే ఏమవుతుంది ?

కెవైసి సమాచారం/డాక్యుమెంట్స్ ఇవ్వలేదన్న కారణం చెప్పి, బ్యాంకువారు మీ అకౌంటుని తెరవడానికి (ఒకవేళ మీరు కనక సంభావ్య కస్టమర్ అయితే) నిరాకరించవచ్చు లేదా మీతో తమ సంబంధాన్ని తెగతెంపులు చేసుకోవచ్చు (ఒకవేళ మీరు ప్రస్తుతం కస్టమర్ అయితే). కాకపోతే, అవసరమైన డాక్యుమెంట్లు అందజేయలేని కొన్ని కేటగిరీల కస్టమర్లకి, బ్యాంక్ వారు ఆర్‌బిఐ డిబిఓడి సర్క్యులర్ నం. ఏఎంఎల్. బిసి. 28/14.01.001/2005-06లో ఇవ్వబడిన సారళ్యత ప్రకారం, బ్యాంకువారు అకౌంటుని తెరుస్తారు.

HSBC
The world's local bank

*Issued by The Hongkong and Shanghai Banking Corporation Limited, India. Incorporated in Hongkong SAR with limited liability*